# ఒక చెరగని ముద్ర "ఆరుద్ర"

- కె. శ్యామ్‌ప్రసాదరావు



**ఒ**క
సాహితీ వటవృక్షం
కదలి సాగిన
ఓ విజ్ఞాన సర్వస్వం
అభ్యుదయ కవితాసారధి
పరిశోధక భగీరధి
సినీ గేయనిధి
సాహితీలోక పెన్నిధి.
నేల రాలి
నింగికెగసిన
'ఆరుద్ర' తారక.
కాలంతో
కరిగిపోని ముద్ర అతడు.
'త్వమేవాహం' అన్నా,
ఆశాదీపాల -
'సినీవాలి' వెలిగించినా,
'గాయాలు - గేయాలు'గా రాసినా,
జన జీవన సంగతులు
'కూనలమ్మ పదాలు'గా పాడినా
'ఇంటింటి పజ్యాలు'గా పల్కినా
అంతా
ప్రయోగవాదమే.
ప్రయోజన కవనమే.
కవిత కోసం పుట్టి
క్రాంతి కోసం కలం పట్టి
మనిషి కోసం పోరాటం సల్పిన
మనిషిలోని 'మనీషి'!

*(ఆగస్టు 31 ఆరుద్ర జయంతి సందర్భంగా)*